క్లుప్తంగా

గర్గుల్‌లో గుడి నిర్మాణం



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం గర్గుల్ ఎస్సీ కాలనీలోని లంద ఎల్లమ్మ గుడిని రూ. 3.5లక్షలతో మాజీ సర్పంచ్ చింతల రవి తేజగౌడ్ తన సొంత డబ్బులతో నిర్మించి ఇచ్చాడు. ఈ సందర్భంగా అంబేడ్కర్ మాదిగ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవితేజగౌడ్, రాజాగౌడ్, పెద్ద రాజాగౌడ్, సురేష్ గౌడ్, యాదవ్‌గౌడ్, కుమార్‌గౌడ్ తదితరులున్నారు.

విండో కార్యవర్గ సమావేశం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని ఉత్తునూర్ సింగిల్ విండో కార్యాలయంలో మంగళవారం విండో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విండో చైర్మన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ మార్చి నెలలో నిర్వహించే విండో మహాజన సభను సక్సెస్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాంచందర్ రావు, విండో సీఈవో నహీం, ఆడిటర్ నగేశ్, విండో వైస్ చైర్మన్ పీర్ సింగ్, విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

'భవనాలకు అద్దె చెల్లించాలి'



పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల రెండేళ్ల అగ్రిమెంట్‌తో 2017లో అద్దెకిచ్చామని కాని ప్రస్తుతం గడువు పూర్తయినప్పటికీ అద్దె చెల్లించట్లేదని, అగ్రిమెంట్ రెన్యూవల్ చేయట్లేదని పేర్కొంటూ భవన యజమానులు పాఠశాల ఎదుట మంగళవారం ధర్నాకు దిగారు. అగ్రిమెంట్ ముగిసినా కొత్త అగ్రిమెంట్ చేయట్లేదని అద్దె పెంచట్లేదని వారు నిరసనకు దిగారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అద్దె భవనాలకు అగ్రిమెంట్ చేసి అద్దె పెంచాలని పాఠశాల ప్రిన్సిపల్ గులాం రబ్బానికి వినతిపత్రం అందజేశారు.

టాలెంట్ టెస్ట్‌లో లిటిల్ స్కాలర్స్ ప్రతిభ



కామారెడ్డి రూరల్ : శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన ప్రతిభ పరీక్షలో కామారెడ్డి పట్టణానికి చెందిన లిటిల్ స్కాలర్స్ పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థులకు ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డు సాధించారు. రాష్ట్రస్థాయిలో ఇద్దరికి, జిల్లా స్థాయిలో ఐదుగురికి, మిగితా వారికి కన్సోలేషన్ బహుమతులు లభించాయి. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో విద్యార్థులకు అవార్డులు అందజేశారు. విద్యార్థులకు అవార్డులు రావడంపై పాఠశాల కరస్పాండెంట్ పున్న రాజేష్, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



భిక్కనూరు : మండలకేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో మహిళ సమాఖ్య ప్రతినిధులు లక్‌పతి దీదీ కార్యక్రమంపై మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఐబీ డీపీఎం కే సుధాకర్ నిర్వహించారు. గ్రామ సంఘల సభ్యుల విజయగాధ పార్మెట్‌ను పూర్తి చేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు వెంకటేష్ రాజేశ్వరీ, జయశ్రీ, శ్రీనివాస్, మాధురి స్వాతి తదితరులున్నారు.

ఎమ్మెల్యే పోచారంను కలిసిన కమిషనర్



బాన్సువాడ : బాన్సువాడ మున్సిపల్ కమిషనర్‌గా కొత్తగా వచ్చిన అలీం మంగళవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. రామగుండంలో పనిచేసిన కమిషనర్ బదిలీలో బాన్సువాడ మున్సిపాలిటీకి వచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధి గురించి ఎమ్మెల్యేతో చర్చించారు. పట్టణ వాసులకు సమస్యలు రాకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. మున్సిపల్ సిబ్బంది మల్లికార్జున్‌రెడ్డి, తుల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- అసెంబ్లీలో 12 గంటలు కూర్చుంటున్నా.
- రోజూ 18 గంటలు కష్టపడుతున్నా.
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు





నాగిరెడ్డిపేటలో కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాడ్వాయి/నాగిరెడ్డిపేట/లింగంపేట/సదాశివనగర్/రాజంపేట/గాంధారి : నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అ న్నారు. తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో, నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో, లింగంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో, సదాశివనగర్‌లోని రైతువేదిక భవనంలో, మంగళవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం అన్నిరంగాల్లో వెనుకబడిందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తానన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తానన్నారు. తాడ్వాయిలో రూ. కోటి కేటాయించానన్నారు. అసెంబ్లీలో 12 గంటలు కూర్చుంటున్నానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రతిరోజూ 18గంటలు కష్టపడుతున్నానన్నారు. నాలుగైదు రోజుల్లో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశమున్నందున అధికారులు చెక్కులను ఆగమేఘాల మీద తెప్పించారన్నారు. కాంగ్రెస్ వచ్చాక 1000 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశానన్నారు. స్టేడియం నిర్మించాలని ఎంపీపీ కొడి రవి, వైస్ ఎంపీపీ నర్సింలు ఎమ్మెల్యేను కోరారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని,వారికేనామినేటెడ్‌పోస్టులు ఇస్తామన్నారు.

త్వరలోనే ఉచిత కరెంటు..

త్వరలోనే ఉచిత కరెంటు, రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభమవుతుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో వారం రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు వేస్తున్నామన్నారు. ఈ కమిటీల ద్వారా గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రకటించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ రమాదేవి, ఆర్డీవో రంగనాథ్‌రావు, తహసీల్దార్ రహీమొద్దీన్, నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజ్‌దాస్, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ లక్ష్మణ్, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, లింగంపేట జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ గరీబున్నిసాబేగం, వైస్‌ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ షమీమున్నిసా బేగం, సదాశివనగర్ తహశీల్దార్ గంగాసాగర్, రామారెడ్డి మండల ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట : రాజంపేట మండల ఎల్లారెడ్డి నియోజకవర్గంకు చెందిన 16 మంది లబ్ధిదారులకు మంగళవారం చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రోగులకు సక్రమంగా వైద్యం అందించాలి



ఎల్లారెడ్డిలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు సక్రమంగా వైద్యం అందించాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్ తదితరులున్నారు.

నీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు..

ఎల్లారెడ్డి : గ్రామాల్లో సక్రమంగా మంచినీటి సరఫరా అందేలా చూడాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో నీటిఎద్దడి లేకుండా ప్రతిరోజు ఇంటింటికీ మంచి నీటి సరఫరా జరగాలన్నారు. అనంతరం మండలంలోని పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, నాయకులు గయాజుద్దీన్, సాయిబాబా, గోపి, అజర్ తదితరులున్నారు.

రైతులకు న్యాయం చేయాలి



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న మాజీ జెడ్పీటీసీ

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని భూంపల్లి శివారులో కాళేశ్వరం కాలువ నిర్మాణంలో భాగంగా తొలగించిన భూమిని ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులతో కలిసి మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు ఆర్డీవో రంగనాథంను కలిసి వినతిపత్రం అందజేశారు. కాళేశ్వరం కాలువకు 20 గుంటల భూమి పోతే, రికార్డుల్లో నుంచి 40 గుంటల భూమిని తొలగించారన్నారు. మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందన్నారు. గ్రామానికి చెందిన 29 మంది రైతులకు చెందిన భూములను రికార్డుల నుంచి రెండుసార్లు తొలగించారన్నారు. ప్రస్తుతం మార్కెట్ విలువ ఎకరానికి రూ. 30 లక్షలు ఉండగా, భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ. 9లక్షలు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తోందన్నారు. తమకు భూములకు బదులు భూములే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాసాగర్, ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి



బాన్సువాడ : సనాతన ధర్మం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ధర్మాన్ని పరిరక్షించేందుకు పాటుపడాలని గుడిమేట్ మహదేవ్ మహరాజ్ అన్నారు. మంగళవారం బాన్సువాడలోని సంగమేశ్వర కాలనీలో కనకదుర్గాదేవి స్థిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ప్రసంగించారు. ప్రతీ ఇంట్లో భగవద్గీత ఉండాలన్నారు. సనాతన హిందూ ధర్మం చాలా గొప్పదని, అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని అన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే విగ్రహ స్థిర ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా అమ్మవారి విగ్రహం ఊరేగింపు, హోమం నిర్వహించారు. అన్నదానం చేశారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శంభూరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా





బిచ్కుందలో మాట్లాడుతున్న డీఎస్పీ సత్యనారాయణ, పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌లో మొక్క నాటుతూ..

- డీఎస్పీ సత్యనారాయణ

బిచ్కుంద(జుక్కల్) : బిచ్కుంద సర్కిల్ పరిధిలో ఉన్న జుక్కల్, మద్నూర్ మండలాల మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం బిచ్కుంద పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. క్రైంరేట్ పెరుగుతుందా తగ్గింద వివరాలను సీఐ నరేష్, ఎస్సై మోహన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేసి ముమ్మరంగా తనిఖీలు చేయాలి, అంతర్రాష్ట్ర సరిహద్దుల నుంచి దొంగలపై, పేకాట, మట్కా ఆడుతున్న వారిపై, నిషేధిత పదార్థాలు విక్రయిస్తున్న వారిపై నిఘా పెట్టాలని సీఐ, ఎస్సైలను ఆదేశించారు. జాతీయ రహదారి పక్కన మద్యం సిట్టింగులు లేకుండా చూడాలన్నారు. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయకుంటే వెంటనే గ్రామ పెద్దలతో మాట్లాడి మరమ్మతులు చేయించాలన్నారు.పిల్లలను ఎత్తుకెళ్తున్నారనే వదంతులు నమ్మొద్దన్నారు. పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని ర్యాలీలు, డీజే మ్యూజిక్ సిస్టం, ధర్నాలకు పోలీసులకు సమాచారం అందించి అనుమతి తీసుకోవాలని సూచించారు.

పెద్దకొడప్‌గల్‌లో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : పెద్దకొడప్‌గల్ పోలీస్‌స్టేషన్‌ను అన్ని పోలీస్ స్టేషన్లు ఆదర్శంగా తీసుకోవాలని డీఎస్పీ సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను నూతన డీఎస్పీ సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎస్సై కోనారెడ్డి, సిబ్బందిని అభినందించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పెద్దకొడప్‌గల్ పీఎస్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేష్, సిబ్బంది వెంకట్, రవి, రమేష్, గోరి, అంజి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

రేపటితో ముగియనున్న మోడల్ స్కూళ్లలో ప్రవేశాల దరఖాస్తు గడువు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశం పొందేందుకు ఈనెల 22వ తేదీతో ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ముగుస్తుందని ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. అత్యధికంగా దరఖాస్తులు ఆరో తరగతికి వచ్చినట్లు తెలిపారు. ఆరో తరగతిలో వంద సీట్లు, మిగిలిన తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను మాత్రమే భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 22తో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ ముగియనుందని తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్కార్ రాజు, శెట్కార్ సాహిల్ తెలిపారు. మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో పేదల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామన్నారు.

ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసింది





కిష్టాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, సుల్తాన్‌నగర్ గ్రామస్తులతో మాట్లాడుతూ..

- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

పిట్లం(జుక్కల్) : పదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా జుక్కలను ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. ఆయన మంగళవారం పిట్లం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో విజయోత్సవ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరి కష్టానికి తగిన ఫలితం ఉంటుందని, ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని, అదే విధంగా సీసీ రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి, మురళిగౌడ్, బోడ్ల రాజు, అద్నాన్ మహి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని సుల్తాన్‌నగర్ గ్రామ ప్రజలు మంగళవారం జుక్కల్ క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కలిశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, మురికి కాలువలు, రోడ్ల దుస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అభివృద్ధి పనుల కోసం నిధులివ్వాలని కోరడంతో ఆయన స్పందించి ఎమ్మెల్యే సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులిచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం



గాంధారి(ఎల్లారెడ్డి) : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు. కళాశాలలో ఉత్తమ మార్కులు విద్యార్థిని పూజకు రసాయన శాస్త్ర అధ్యాపకులు జెట్టి విజయ్‌కుమార్ వారి తండ్రి జెట్టి నారాయణ జ్ఞాపకార్థం నగదు పురస్కారం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డ గంగారాం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఉపాధి పొందాలి



మాచారెడ్డి : ఏపీసీటీ సంస్థ ఆధ్వర్యంలో దర్జీ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు దాంతో ఉపాధి పొందాలని గజ్యానాయక్ తండా మాజీ సర్పంచ్ హంజీ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దర్జీ శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఏపీసీటీ సంస్థ ప్రతినిధులు మాజీ ఉప సర్పంచ్ కిషన్, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాన్, బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ తదితరులున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తాం



మాట్లాడుతున్న బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ

నిజాంసాగర్(జుక్కల్): ఇటీవల పెరుగుతున్న సైబర్‌నేరాలపై ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్లకు వస్తున్న ఎస్‌ఎంఎస్‌లకు స్పందించవద్దన్నారు. బ్యాంకు అధికారులు, ఇన్సూరెన్స్, ఫ్లిప్‌కార్టు సంస్థల పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్, ఎస్‌ఎంఎస్‌లు, వాట్సప్ మెసేజ్‌లకు బ్యాంకు ఖాతాలు, ఆధార్ నంబర్లను ఇవ్వవద్దన్నారు. ప్రతీ పీఎస్ పరిధిలో నెలకు 6 చొప్పున అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్లు, ఆయిల్ చోరీలకు కొత్త ముఠా వచ్చిందని, త్వరలోనే వారిని పట్టుకుంటామన్నారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఎంతో అవసరమన్నారు. ఏఎస్సై రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు



ఎల్లారెడ్డి : బాలికలతో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే షీటీంకు సమాచారం అందించాలని షీటీం అధికారిణి సుప్రజ అన్నారు. మంగళవారం జెడ్పీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈవ్‌టీజింగ్‌కు ఎవరైనా పాల్పడినట్లు అనిపిస్తే 87126 86094లో సమాచారం ఇవ్వాలన్నారు. ఎంఈవో వెంకటేశం తదితరులున్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు




దోమకొండ : దోమకొండలో మంగళవారం జరిగిన నల్ల మారెమ్మ దేవి, ముత్యాలమ్మ దేవి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో స్థానిక జెడ్పీటీసీ సభ్యులు తీగల తిరుమల్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిష్ఠాపన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో జెడ్పీటీసీతో పాటు కాంగ్రెస్ నాయకులు, గోసంగి సంఘం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నిమ్మశంకర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, దోమకొండ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, సీనియర్ నాయకులు కదిరే గోపాల్ రెడ్డి, గోసంగి సంఘం తదితరులున్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే కాన్పులు జరిగేలా చూడాలి



భిక్కనూరు : ప్రతి కాన్పు ప్రభుత్వాస్పత్రుల్లోనే అయ్యేలా చూడాలని జిల్లా ఉపవైద్యాధికారి, మెటర్నరీ చైల్డ్ ప్రాజెక్ట్ అధికారి శోభారాణి అన్నారు. మంగళవారం భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో అనీమియా వ్యాధి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మఒడి కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. భిక్కనూరు పీహెచ్‌సీ వైద్యులు ఆదర్శ, యెమిమా, ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి అర్బన్ : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీవోస్) క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రతినిధులు నీలం లింగం, జగన్, సురేష్, ప్రకాష్‌రాజ్, రాజలింగం, శివరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎంఈవో వెంకటేశం అన్నారు. మంగళవారం మండలంలోని కల్యాణి గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయపడొద్దని అవగాహన కల్పించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని కృష్ణాజీవాడిలో మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామానికి చెందిన జంగం రేణుక నివాస ఇల్లు షాట్‌సర్క్యూట్‌తో కాలిపోగా ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి ప్రాధాన్యతగా ఇల్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌నాయకులు తదితరులున్నారు.

ఈద్గా పరిసరాలను శుభ్రం చేయాలి

బాన్సువాడ : షబే బరాత్, రంజాన్‌ను పురస్కరించుకుని బాన్సువాడలోని శ్మశాన వాటిక, ఈద్గా పరిసరాలను శుభ్రం చేయించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ అలీమ్‌కు జామా మసీద్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. జామా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్ హైమద్, తంజీముల్ మసాజీద్ కమిటీ సభ్యులు బషీర్, అబూబిన్, మూస తదితరులు ఉన్నారు.

గోదాం ప్రారంభం

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని రైతు సహకార సంఘం నిర్మించిన నూతన గోదాంను బుధవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, ఎంపీ బీబీ పాటిల్ చేతులు మీదుగా ప్రారంభిస్తామని చైర్మన్ బాలాజీ శ్రీహరి తెలిపారు. 500 మెట్రిక్ టన్నుల గోదాంను రూ.36 లక్షల నిధులతో నిర్మించామన్నారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారంలో కొచ్చరి మైసమ్మ ఆలయంలో మంగవారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తుల కొబ్బరి కాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయానికి విరాళం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి విశ్వనాథేశ్వర స్వామి ఆలయాభివృద్ధి కోసం దువ్వల సత్యనారాయణ రూ.25,116లు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. 6,7,8 తేదీల్లో ఆలయ వార్షికోత్సవం ఉన్నట్లు కమిటీ పేర్కొంది.

వాహనదారులకు జరిమానాలు

నిజాంసాగర్(జుక్కల్): మండలం కేంద్రం సమీపంలోని ప్రధాన రహదారిపై మంగళవారం ఏఎస్సై రాజేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనదారులకు జరిమానాలు విధించారు.

చెక్కు అందజేత

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం గ్రామానికి చెందిన అచ్చన్నపల్లి సాయవ్వ కుటుంబసభ్యులకు రూ. లక్ష చెక్కును అందజేశారు. సాయవ్వ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించింది. ఈ మేరకు జనతా ప్రమాదబీమా ద్వారా రూ. లక్ష మంజూరైనట్లు సొసైటీ చైర్మన్ గంగారెడ్డి తెలిపారు. ఈ మేరకు చెక్కును సాయవ్వ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో జైపాల్‌రెడ్డి, డైరెక్టర్ సంగయ్య తదితరులు పాల్గొన్నారు.